*This question paper contains 2 printed pages.* *Your Roll No. ........................*

| | | |
|---|---|---|
| *Sl. No. of Ques. Paper* | **: 5144** | **G** |
| *Unique Paper Code* | **: 208165** | |
| *Name of Paper* | **: Functional Grammar and Language Skills** | |
| *Name of Course* | **: B.A. (Prog.) Telugu Language (B)** | |
| *Semester* | **: I** | |
| *Duration :* | **: 3 hours** | |
| *Maximum Marks* | **: 75** | |

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. క్రియల గురించి వివరించండి.

   లేదా

   విభక్తులను గురించి సోదాహరణంగారాయండి. 15

2. నామవాచకాలను గురించి చర్చించండి.

   లేదా

   విశేషణాలను గురించి వివరించండి. 15

3. ఈ క్రిందివాటిలో *మూడింటిని* వివరించండి:

   (i) లింగములు (iv) తద్ధితములు

   (ii) బహువచనము (v) అవ్యయము

   (iii) వర్తమాన కాలము (vi) ప్రాతిపదిక 3X5=15

4. తెలుగు సాహిత్య పత్రికలను కళాశాల గ్రంథాలయానికి తెప్పించమని కోరుతూ కళాశాల గ్రంథాలయాధికారికి లేఖ రాయండి.

   లేదా

   మీకు కావలసిన తెలుగు సాఫ్ట్ వేర్లనుపంపమని కోరుతూ సంబంధిత సంస్థకు లేఖ రాయండి. 10

5. (a) ***రెండింటికి*** పర్యాయ పదాలను రాయండి:

   (i) నారదుడు (iii) భోజనము

   (ii) ఋషి (iv) సరస్వతి 2x2½=5

   (b) ***రెండింటికి*** వ్యతిరేకపదాలను రాయండి:

   (i) ఆనందము (iii) ఉత్తమము

   (ii) ఏకము (iv) స్పష్టము 2x2½=5

6. **ఈ క్రింది అంశాన్ని చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:**

భావంలో ఏకత్వాన్ని సాధించిన ఒక జాతిజనులు, సంఘటిత శక్తిగా రూపొంది మన దేశ సమగ్రత్వ విషయమై సర్వదా జాగరుకులై ఉండడమే 'సమైక్యత' అనబడుతుంది. సంఘటిత శక్తి మాత్రమే ఈ యుగంలో కార్యసాధకత్వాన్ని కల్గివుంటుంది. సమైక్యత ఉన్నప్పుడే దేశసమగ్రత పరిరక్షింపబడుతుంది. నిబద్ధత ఉన్నచోటే సమగ్రత సాధింపబడే అవకాశముంది. సమైక్యతా పరిరక్షణకు దేశభక్తి పునాది. దైవభక్తి కంటే కూడా దేశభక్తి గొప్పది. సమాజంలో ఆర్థిక అసమానతలు ఐకమత్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ స్థితిని తొలగించితే తప్ప జాతీయ సమైక్యతా భావం పటిష్ఠం కాదు. అలాగే

మతోన్మాదం జాతి సమైక్యతకు ప్రమాదకరం. ఒకరి మతవిశ్వాసాలను, మతభావాలను మరొకరు గౌరవించడం నేర్చుకోవాలి. దేశంలోని విభిన్నమతాలు, విభిన్నసంప్రదాయాలు కలసిమెలసి జీవించడం వలన మతసమైక్యత సాధ్యమవుతుంది. మతసమైక్యతతోపాటు సాంస్కృతిక ఐక్యత సాధించడం కూడా ముఖ్యమే. భారత జాతీయ సమైక్యతా నిర్మాతలు ఎందరో ఉన్నారు. వారిలో వైష్ణవ ఆళ్వారులు, శైవ నాయన్మారులు దక్షణ భారత దేశంలో భక్తి ఉద్యమానికి నాంది పలికారు. దీన్ని యావద్భారత దేశంలో వ్యాపింపజేసి సాంస్కృతిక సమైక్యత సాధించినవారిలో తొట్టతొలి ఆచార్యులు శ్రీ ఆది శంకరులు (8 శతాబ్దం). వారి తర్వాత శ్రీరామానుజాచార్యులు, మధ్వాచార్యులు, బసవేశ్వరుడు, మీరాబాయి చైతన్య మహాప్రభువు, కబీర్, గురునానక్, సూరదాస్, తుకారాం మొదలైన సత్పురుషులు, కవులు, కళాకారులు, సాధుపుంగవులు దేశ సాంస్కృతిక ఐక్యతకు ఎంతో దోహదం చేశారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో స్త్రీ పురుషులు ఎంతో మంది విద్యావంతులైనప్పటికీ, వారికి ఇతర సంస్కృతిపట్ల నిరాదరణ, ఉదాసీనత నానాటికీ అధికమవుతూవుంది. చివరకు ఒకే భాషకు, ఒకే ప్రాంతానికి చెందినవారి మధ్య కూడా ఆహారం, వస్త్రధారణ, విద్య, కళలు మొదలైన విషయాలలో ఒకరి సంస్కృతి ఎక్కువ, మరొకరి సంస్కృతికి తక్కువ అనే భావన ఎక్కువైంది. ఈ ఆలోచనలు వలన క్రమంగా దేశ సాంస్కృతిక ఐక్యతకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడుతుంది. విద్యావంతులు, మేధావులు ఈ సమస్యలను పారద్రోలి జాతీయ సమైక్యతకు కృషి చేయాలి.

ప్రశ్నలు: 2X5=10

1. భక్తి ఉద్యమానికి నాంది పలికినవారు ఎవరు?
2. దైవభక్తి కంటే కూడా గొప్పది ఏది?
3. ప్రాచీన భారత దేశంలో సాంస్కృతిక ఐక్యత సాధించిన తొలి ఆచార్యులు ఎవరు?
4. సమైక్యత అంటే ఏమిటి?
5. పై అంశానికి ఒక మంచి శీర్షికను సూచించండి.



100